
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 11, ఏప్రిల్ 2024




## మంత్రి పొంగులేటి రంజాన్ శుభాకాంక్షలు



2 లో..

# నేడు ఈద్ -ఉల్ -ఫితర్ [రంజాన్]

- -రంజాన్ పండుగ ఐక్యతను పెంపొందిస్తుంది
- - ముస్లింలకు ఈ మాసం అత్యంత పవిత్రం
- - ఉపవాస దీక్షతో క్రమ శిక్షణ,ఆధ్యాత్మికత ను చాటుతుంది

**చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )-** నేడు ప్రపంచ వ్యాప్తంగా ముస్లిములందరు రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు .ప్రపంచ వ్యాప్తంగా ఉండే ముస్లిములందూ రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రమైన మాసంగా పరిగణిస్తారు.ఇది ముస్లింలు పవిత్ర ఉపవాసాలతో గడిపే రంజాన్ నెలకు ముగింపు రోజు .



2 లో..

## ప్రజలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



2 లో..

## నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని



2 లో..

## మట్టి కుండ .... నిండా ఆరోగ్యం!

-మండే ఎండలో మట్టి కుండలో నీరు



2 లో..

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఎస్పీ రోహిత్ రాజు




2 లో..

**కొత్తగూడెంక్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) -** జిల్లాలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. బుధవారం జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీస్ అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అయన సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని ,సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



2 లో..

## నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పాయం



2 లో..

# నేడు ఈద్ -ఉల్ -ఫితర్ (రంజాన్)



**- ఉపవాస దీక్షలతో**

ఉపవాస దీక్షలతో రంజాన్ నెల ప్రారంభమవుతుంది . దేవుడి కోసం ప్రాపంచిక సుఖాలను వదిలేయడం అని అర్థం. ఉపవాస దీక్ష అంటే తపస్సు చేయడం వంటిదని ముస్లిం పెద్దలు చెబుతారు. ఒక వ్యక్తి తమ కోరికలను, ఆహారం వంటి వాటిని త్యాగం చేసి దేవుడిపై పూర్తిగా శ్రద్ధ వహించడం. అంటే బయటి ప్రపంచానికి దూరంగా ఉంటూ అంతర్గత ఆధ్యాత్మిక ప్రపంచానికి దగ్గరగా చేరుకోవడం. అంతేకాదు ప్రతి వ్యక్తిలో ఉన్న అజ్ఞానం తొలగించుకుని జ్ఞానం అనే వెలుగులోకి వెళ్లడం అని నమ్ముతారు .ఉపవాసం స్వీయ-క్రమశిక్షణ, సానుభూతి ఆధ్యాత్మిక వృద్ధిని పెంపొందిస్తుంది. ఇది అల్లాతో ఒకరి సంబంధాన్ని బలపరుస్తుంది, కృతజ్ఞతను ప్రోత్సహిస్తుంది.

**-పేదవారిని ఆదుకోవడం ముఖ్యం**

ఇస్లాంలో జకాత్ (దానధర్మం)కు గొప్ప ప్రాముఖ్యత ఇవ్వబడింది.ఇది రంజాన్ మాసంలో మరింత ఉత్తమంగా పరిగణించబడుతుంది. రంజాన్ మాసంలో దానం చేయడం వల్ల ఎక్కువ పుణ్యఫలం లభిస్తుంది. రంజాన్ నెల ముస్లింలకు గరిష్ట ప్రతిఫలం (పుణ్యం) నెల. మిగతా రోజుల్లో చేసే మంచి పనులతో పోలిస్తే రంజాన్‌లో మంచి పనులకు 70 రెట్లు ఎక్కువ ప్రతిఫలం లభిస్తుందని నమ్ముతారు .రంజాన్ పండుగ నెలవంక దర్శనంతో ప్రారంభమవుతుంది.ఉదయం నుంచి మసీదుల్లో ముస్లీమ్ సోదరుల ప్రార్ధనలతో పండుగ ప్రారంభమవుతుంది .ఈరోజు మత పెద్దలతో ఈద్గాలో జరిగే ప్రార్ధనలు ముగిశాకా ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటారు.రంజాన్ ప్రార్ధనల నేపథ్యంలో ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసువారు బారి బందోబస్తు ఏర్పాట్లు చేస్తారు.ముస్లిమేతరులు తమ ఉపవాస స్నేహితుల షెడ్యూల్‌లు , ఆహార నియంత్రణలను తెలుసుకుని రంజాన్ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ పవిత్ర మాసం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం ద్వారా మద్దతు , గౌరవాన్ని చూపిస్తారు . పండుగ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు ,రాజకీయ నాయకులు ప్రార్ధన మందిరాలకు వచ్చి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలను తెలియపరచి తమ తమ అభిమానాన్ని చాటుకుంటారు.

## మట్టి కుండ .... నిండా ఆరోగ్యం!

### -మండే ఎండలో మట్టి కుండలో నీరు

### -మట్టి కుండలోని నీటిని తాగడం వల్ల వేసవి వడదెబ్బ నుండి రక్షణ

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- ఎండలు దంచికొడుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లామంటే నెత్తి మలమల మాడుతుంది. రాత్రైన కాస్తా హాయిగా ఓ కునుకేద్దామన్నా.. ఉక్కపోతతో అల్లాడిపోయే పరిస్థితి ఏర్పడింది. వేడి దెబ్బకి జనాలు అల్లాడుతున్నారు. అయితే ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు చల్లని నీటిని తాగుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరు ఫ్రిడ్జ్‌లో ఉంచిన కూల్ వాటర్ తాగుతుంటే.. మరికొందరు మట్టి కుండలో నీటిని ప్రిఫర్ చేస్తున్నారు. కుండలో నీరు చల్లగా ఉండడంతో పాటు ఆరోగ్యానికి కూడా ప్రయోజనకరంగా ఉంటాయి.

**-మట్టికుండలోని నీరు తాగడం ఆరోగ్యానికి మంచిది**

సమ్మర్ వచ్చిదంటే చాలు చాలా మంది ఫ్రిజ్‌లో వాటర్ తాగడానికి ఎక్కువ ఆసక్తి చూపుతుంటారు.చాలా చల్లగా వాటర్ తాగుతూ అనేక అనారోగ్య సమస్యలు తెచ్చుకుంటారు.అయితే వేసవిలో ఫ్రిజ్‌లోని వాటర్ కంటే, మట్టికుండలోని నీరు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది అంటున్నారు నిపుణులు.ఒకప్పుడు పల్లెల్లో ఎక్కడ చూసినా ఇంటి ఇంటికి ఓ కుండ ఉండేది. కానీ ఇప్పుడు ఇంటికొక ఫ్రిజ్ ఉంటుంది. అయితే ఫ్రిజ్ కొనుగోలు చేసే స్తోమత లేని వారు మాత్రం ఇప్పటికీ మట్టి కుండలో నీరే తాగుతున్నారు. మరికొందరు ఫ్రిజ్ ఉన్నా కుండలో వాటర్ ఆరోగ్యానికి మంచిదని మట్టి కుండలోని నీరు తాగుతుంటారు. కాగా మట్టి కుండలోని నీరు తాగడం వలన చాలా ప్రయోజనాలు కలుగుతాయని విశ్లేషకులు అంటున్నారు.కుండలో నీరు సహజంగానే చల్లగా ఉండటమే కాకుండా రుచిగా ఉంటాయి. వేసవిలో గ్యాస్ అసిడిటీ లాంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. అయితే కుండ నీరు తాగడం వలన వాటి నుంచి విముక్తి పొందవచ్చును. అలాగే శ్వాస కోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక వేసవిలో చాలా మంది డీహైడ్రేషన్ బారిన పడుతుంటారు. కాగా, మట్టి కుండలోని నీరు ఆ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతే కాకుండా ఎండ తాపానికి చర్మం జిడ్డుగా, మొటిమలు వంటి సమస్యలు వస్తాయి. మట్టి కుండలోని నీరు తాగడం వలన వాటి నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అదే విధంగా మట్టి కుండలోని నీరు తాగడం వలన జీర్ణక్రియ బాగుంటుంది. వడదెబ్బ తగిలిన వారికి కూడా ఈ నీరు మంచి ఔషధంగా పనిచేస్తాయి.

## నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా ప్రజలకు, అధికార యంత్రంగానికి, ఉద్యోగులకు, కార్మిక వర్గానికి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా బుధవారం ఒక ప్రకటనలో రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ద్రాతృత్వం, ధార్మిక చింతన కలయిక పవిత్ర రంజాన్ మాసమని వారు తెలిపారు. ఈ మాసంలోనే ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిందని, రంజాన్ మాసమును ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారని ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు , ఆధ్యాత్మిక చింతన , దాన ధర్మాలు చేపడతానన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏజెన్సీ ప్రాంత పోలీస్ స్టేషన్లో పనిచేసే పోలీస్ అధికారులంతా మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా తెలంగాణ-ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల పోలీస్ స్టేషన్లలో పనిచేసే అధికారులు నిషేధిత సిపిఐ మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలియజేసారు.అనంతరం ఏజెన్సీ ప్రాంత పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు కేసుల వివరాలను, అక్కడ ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ సరైన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.జిల్లాలోని ఏజెన్సీ సరిహద్దు గ్రామాల్లోని ప్రజలు ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొని ఓటింగ్ శాతాన్ని పెంచేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఏజెన్సీ ప్రాంత పోలీస్ స్టేషన్లలో పనిచేసే పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని ,సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ పరిధిలోని సఫయ్ బస్తీ లో రాష్ట్రా కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి ఓల్డ్ డిపో మస్జీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో రోజా, ఉపవాసం ఉంటున్న ముస్లిమ్ సోదరులికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఇస్లాం లోని ఐదు మూలస్తంభలో నల్గొవది జకత్ స్తోమత ఉన్న ప్రతి ముస్లిమ్ సోదరులు తమ సంపాదనలో కొంత భాగం అనగా 2.5 % జకత్ రూపంలో నిరుపేదలకు సహాయం చేస్తే అల్లాహ్ యొక్క ప్రాప్తి పొందూతరన్నారు. ఈ కార్యక్రమంలో రంజాన్ ఖాన్,అబ్దుల్ రబ్, జుబైర్ , మహమ్మద్ అఫ్జాల్, సైద్ తాజద్దీన్,సీనియర్ జర్నలిస్ట్ వాహేద్, సాదిక్ హుస్సేన్, ఫరీద్ ఇబ్రహీం, అభిద్ హుస్సేన్, జాఫర్ ఖురేషి, మహమ్మద్ హమీద్, బచి రాములు నూక రవీందర్ , జావీద్ సటే, ఉర్దూ ఘర్ సెక్రటరీ మహమ్మద్ షరీఫ్, అంకుష్, ఉస్మాన్ భాయ్ తదితరులు పాల్కొన్నారు.

## ప్రజలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) - జిల్లా ప్రజలకు కలెక్టర్ ప్రియాంక అల బుధవారం ఒక ప్రకటనలో రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ నెలవంక రాకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక దర్శనంతో ముగుస్తుందని చెప్పారు. దాతృత్వం, ధార్మిక చింతన కలయిక పవిత్ర రంజాన్ మాసమని ఆమె చెప్పారు. ముస్లింల పవిత్ర గంధం ఖురాన్ అవతరించిన రంజాన్ మాసమును ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారని ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక చింతన, దాన ధర్మాలు చేపడతానన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆమె ఆకాంక్షించారు.

## నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)- రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను జరుపుకోనున్న నియోగకవర్గ ముస్లింలందరికీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాసాలు ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అయన ఆకాంక్షించారు.

## మంత్రి పొంగులేటి రంజాన్ శుభాకాంక్షలు

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) - రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను జరుపుకోనున్న సందర్భంగా ఉభయ జిల్లాలతో పాటు రాష్ట్రంలోని ముస్లింలందరికీ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాసాలు(రోజా) ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో..పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని మంత్రి పొంగులేటి అభివర్ణించారు. అంతటా ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబరంగా జరుపుకోవాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# కానూరి తాత ఆశయాల కోసం పోరాడుదాం

**- న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరు మధు.**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు కానూరి వెంకటేశ్వరరావు (తాత)తన జీవిత కాలం మొత్తం కళారూపాలు,రచనల ద్వారా అసమానతలు లేని వ్యవస్థకై పోరాడి అమరత్వం పొందాడని అలాంటి కానూరు తాత ఆశయాల కోసం ముందుండి యువత పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరు మధు యువతకు పిలుపునిచ్చారు.బుధవారం న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో కానూరి తాత తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి న్యూ డెమోక్రసీ పార్టీ శ్రేణులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరు మధు పూలమాల లు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కానూరి వెంకటేశ్వరరావు (తాత) చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాట పందాలో చివరి వరకు నిలిచిన మహాయోధుడని, కవిగా, కళాకారునిగా, గాయకుడిగా, ప్రజా సమస్యలపై గళం ఎత్తాడని కొనియాడారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్లలో ఎందరో కళాకారులను తయారు చేసిన ఘనత ఆయనదని అన్నారు. అటువంటి కానూరి మరణం పేద ప్రజలకు కలలకు తీరని లోటున్నారు. కామ్రేడ్ కానూరి ఆశయ సాధన కోసం పోరాడడమే తనకి మనం అర్పించే నిజమైన నివాళని ఆవునూరి మధు అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు బొగ్గారపు వెంకన్న, ఐఎఫ్ టీయు జిల్లా అధ్యక్షులు తోడేటి నాగేశ్వరావు, నాయకులు మిట్టపల్లి నాగేశ్వరరావు, బొగ్గారపు సంగయ్య, నరాటి వెంకటేశ్వర్లు, మూడుమాలు, జోగకృష్ణ, యాసారపు వెంకన్న, లాలయ్య, మోహన్రావు, సదయ్య, మండల వెంకన్న,వెంకన్న, పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి మించిన సంపద లేదు

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**




కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) – ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యానికి మించిన సంపద లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలో జరిగిన మెడికల్ హెల్త్ క్యాంపును జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ పాటిల్ వసంత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో జరిగిన హెల్త్ క్యాంపులో ప్రిన్సిపల్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచడానికి, ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమే ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. పేదరికం, విద్య, సామాజిక చైతన్యం, వైద్యుల అందుబాటు, నివసించే ప్రదేశం, భౌతిక వాతావరణం, పర్యావరణం, కాలుష్యం, సామాజిక పరిస్థితులు, ప్రకృతి విపత్తులు మొదలగు అనేక అంశాలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ గొల్లపూడి భానుమతి మాట్లాడుతూ అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవసరమైన వారికి ఉచితంగ మందులు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ వైద్యులు దేవుడితో సమానమని కరోనా కష్ట కాలంలో ప్రజలను ప్రాణాల ప్రాణంగా పెట్టి ఆదుకున్నారని ప్రతి 3 నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేయించుకోవాలని ఆరోగ్యంగా ఉంటేనే మానసికంగ దృఢంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బత్తుల రామారావు, కె.సాయిశ్రీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి ఏజీపీ ఏపూరి బాబురావు, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు గాజుల రామమూర్తి, శెట్టిపల్లి వెంకటరామారావు, బి.చిరంజీవిరావు, ఎర్రపాటి కృష్ణ, వై.వై.నాయుడు, మెడికల్ ఆఫీసర్ స్టాఫ్నర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఎస్జిఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫాల పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్న్యూస్) – ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ (ఎస్జిఎఫ్) ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో ఎస్జిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోగాని శ్రీనివాస్, మహమ్మద్ ఖాసీం సారధ్యంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాల పంపిణీ చేశారు. బుధవారం శ్రీనగర్ కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ ఉమెన్స్ గిల్డ్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూరిమెహరున్నిసా, ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల శ్వేత, కోశాధికారి సోనా, ముఖ్య సలహాదారులు జ్యోతిరాణి, జరీనా.బి, కనకదుర్గ, సభ్యులు అంజలి, ఉమా, బొడ్డు కవిత, కళ్యాణి, శ్రీలత, చిట్టిమల్ల బ్రహ్మంచారి, విజయ్ కుమార్, బొడ్డు శ్రీనివాస్, డింపుల్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.




## నూతన దంపతులకు ఆశీర్వదించిన మంత్రి సీతక్క



బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్) – మండల కేంద్రమైన బూర్గంపాడులో భజన సతీష్, ప్రసాద్ సోదరుడు సందీప్ వివాహ వేడుక ఇటీవల జరిగింది. బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ధనసరి సీతక్క, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరామ్ నాయక్ వారి నివాసానికి వచ్చి అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, భోగాల శ్రీనివాసరెడ్డి, మందా నాగరాజు, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మోరంపల్లిబంజర ఉపసర్పంచ్ కైపు లక్ష్మినారాయణరెడ్డి, ఇండికా రమేష్, అబ్దుల్ ఘని, శెనగ కిషోర్, దేగల ధర్మయ్య, కేసుపాక రాజేష్, రాంబాబు, సత్యనారాయణ, రాంబాబు, భద్ర, బాల, నాగమురళి, శేషు, సాంబయ్య

# పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం





మణుగూరు,సూర్య (మేజర్న్యూస్)– మండలపరిధిలోని సీ–టైప్ ఇల్లందు క్లబ్లో బోయిని శివకుమార్–లాస్య దంపతుల కుమారుడు నితీష్ గణ మొదటి పుట్టినరోజు వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్) – మండలపరిధిలోని మొండికుంట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసారు.బుధవారం స్థానిక తహసిల్దార్, గ్రామ పంచాయతీ ప్రత్యేక రహదారి స్వర్ణలత చలివేంద్రంను ప్రారంభించారు. ఎండల తీవ్రత కారణంగా ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సూచించారు.

## ముస్లింసోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – రంజాన్ మాసంలో కఠినమైన ఉపవాసాలను పఠించి నేడు ఈద్–ఉల్–ఫితర్ జరుపుకుంటున్న మండల ముస్లిం సోదర సోదరీమణులకు అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. దివ్య ఖురాన్ అవతరించిన మాసముగా...పేదవాళ్ల ఆకలి బాధలను తెలుసుకునే క్రమంలో అనంత కరుణామయుడు అల్లాహు ఆజ్ఞ ప్రకారం రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులు ఆకలి దప్పులకు ఓర్చి ఎంతో నిష్టతో ఉపవాస దీక్షలను చేపట్టి నెల రోజులు అనంతరం రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లింలందరిపై అల్లాహ్ కరుణాకటాక్షాలు ఉండాలని ఆయన కోరారు. ప్రతి ఒక్క ముస్లిం వారి కుటుంబాలతో ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# మహనీయుల జీవితాలే భావితరాలకు మార్గదర్శకాలు

**– ఇల్లందు ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్ బిందు శ్రీ**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల జన్మదినాలను పురస్కరించుకొని మహనీయుల జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్. బిందు శ్రీ వృక్షశాస్త్ర సహాయక ఆచార్యులు ఎస్ ఇంద్రాణి. తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ రమేష్‌లు జగ్జీవన్ రామ్ పూలే అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అధ్యక్షత వహించిన ఇన్చార్జ్ ప్రిన్సిపల్ ఎస్. బిందు శ్రీ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో బ్రిటిష్ సామ్రాజ్య పాలన కాలంలో ఆంగ్ల విద్య ద్వారా విజ్ఞానవంతులైనటువంటి పూలే దార్శనికత వివిధ అంశాలలో భారతీయులకు రావాల్సిన కావలసిన హక్కుల గురించి విజ్ఞప్తి చేయడమే కాకుండా డిమాండ్ చేసినటువంటి వ్యక్తి జ్యోతిరావు పూలే అని, భారత రాజ్యాంగ ప్రక్రియలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బహుజనుల అధికారం కోసం రిజర్వేషన్ల అమలు విధివిధానాల శ్రమించిన నేపథ్యం, అదే క్రమంలో భారత స్వతంత్ర అనంతరం బహుజనుల హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసినటువంటి ఉద్యమాలు చేసిన కృషి వెలకట్ట లేనివని మహనీయుల ఆదర్శాలే భావితరాలకు సోపానాలని వివరించారు. కార్యక్రమ నిర్వాహకులు జి శేఖర్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ చరిత్రలో ఆంగ్లేయుల పాలన విధానాలతో ప్రభావితమైనటువంటి పూలే భారతీయులకు కూడా సమాన అవకాశాలు కల్పించాలనే కోణంలో బ్రిటిష్ వారికి విన్నవించడమే కాకుండా భారతీయులు వివిధ శాసన కార్యక్రమాలలో నియమించబడాలనే పూలే కాంక్ష అంబేద్కర్ ద్వారా రచించబడిన రాజ్యాంగం వాటిని అమలు చేయాలని సూచిస్తే, ఆ ఫలాలను అందుకున్న వ్యక్తి జగజీవన్ రామ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి. శేఖర్ , ఎస్. ఇంద్రాణి, డాక్టర్ సిహెచ్. రమేష్, టి. సురేంద్ర కుమార్, ఎం. రాజు తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం-ధార్మిక చింతన కలిస్తే "రంజాన్ పండుగ"

**– రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**




కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)– క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతన అన్ని కలిస్తే పవిత్ర రంజాన్ పండుగ అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ "ఈద్ ఉల్ ఫిత్ర" ని పురస్కరించుకుని ముస్లిం సోదర,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల మత గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెప్పుకుంటారని గుర్తు చేశారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలకు ఈ మాసం అత్యంత పవిత్ర మాసమని అన్నారు.

# రంజాన్ పండగ ప్రత్యేక ప్రార్ధన స్థలాన్ని పరిసలించిన మున్సిపల్ చైర్మన్



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ముస్లిం సోదరులు అందరూ ఒకే చోట జరుపుకోబోయే పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా ఇల్లందు జె కే ఓ సి పోయే మార్గం దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేయుటకు విశాలమైన స్థలాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సూచన మేరకు ఈద్గా లో ప్రత్యేక ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు బుధవారం దగ్గరుండి పరిశీలించారు. ఇల్లందు నియోజకవర్గము లోని ముస్లిం సోదరులందరూ ఒకే చోట చేరి పవిత్ర రంజాన్ పండగ ను పురస్కరించుకొని అల్లాను ప్రార్థించేందుకు తగిన వాతావరణంతో కూడిన స్థలాన్ని ఏర్పాటు చేసి అందుకు కావలసిన సౌకర్యాలను సమకూర్చుతూ ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం సమావేత్తమైంది. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల ప్రార్ధన విషయమై ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా సజావుగా సాగేందుకు తగిన ఏర్పాట్లను చేస్తున్నారు.

# సారపాకలు వైభవంగా కొనసాగుతున్న పొంగళ్ల జాతర



బూర్గంపాడు, సూర్య(మేజర్‌న్యూస్) – సారపాకలోని గాంధీనగర్‌లో కొలువైన శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో 3వరోజు బుధవారం పొంగళ్ల జాతర వైభవంగా కొనసాగింది. అమ్మవారికి అర్చకులు, వేదపండితులు ఎంతోవైభవంగా పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో, రైతులు పాడిపంటలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పొంగళ్లతో కూడిన బోనాలను అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయకమిటీ నిర్వాహకులు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేయగా పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం ఆలయం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెల్ది శివసాయికుమార్ శర్మ, కమిటీ నిర్వాహకులు సిలివేరు శ్రీనివాసరావు, వీరాంజనేయులు, అజ్మీరా రాంజీ, నాగులవంచ రమేష్, భూక్యా రమేష్, కర్రి జగన్నాధరావు, భక్తులు పాల్గొన్నారు.

## కూర చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –మండలపరిధిలో కూర చారిటబుల్ సర్వీసెస్ వ్యవస్థాపక అధ్యక్షులు కూర శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా కూర బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. నిరుపేదలకు చేయూత, స్కూల్లో మైక్ సెట్, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్, ఫ్యాన్సు, ప్లేట్స్, చలికాలంలో నిరుపేదలకి దుప్పట్లు పంచుట మొదటి కోవిడ్, రెండో కోవిడ్ సమయాలలో నిరుపేదలకు గుర్తించి వారికి నిత్యవసరం సరుకులు , శానిటైజర్స్, మాస్కులు ఇంకా అనేక రకాల సేవా కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇప్పటివరకు15 లక్షల మొక్కలు నాటడం చేయడం ద్వారా కొత్తగూడెం పుర ప్రముఖులు, ఆర్యవైశ్య ప్రముఖులు అభినందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముక్క కనకేశ్వరరావు, తెల్లాకుల డైమండ్ రావు , కొదుమూరి శ్రీనివాస్, పల్లపోతు శ్రీనివాస్, వెచ్చ శ్రీరాములు, వంకాయల సాయి ప్రసాద్ ,నరేంద్రుల ఋషి కుమార్, దారా రమేష్ , దారా నగేష్, వందనపు శ్రీధర్, పల్లపోతు సాయిబాబా, కృష్ణార్జున రావు , దస్తగిరి గారు, చారు గుండ్ల నాగేశ్వరరావు, తాటికొండ సంతోష్ లగడపాటి రమేష్ ,చారు గుండ్ల నాగేశ్వరరావు , ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.




# జిల్లా రైతాంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**–సీతారామ ప్రాజెక్ట్ జిల్లాలో చిన్న కాలువలు ఏర్పాటు చేయాలి**

**–ఈనెల 16న కొత్తగూడెంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం**

**–తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ**



ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్) – జిల్లా రైతాంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని మాదారం గ్రామం లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం కొక్కెరపాటి పుల్లయ్య అధ్యక్షత తనలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ అశ్వాపురం మండలం కుమ్మరిగూడెంలో సీతారామ ప్రాజెక్ట్ పనులు చేపట్టి కాల్వ ద్వారా ఖమ్మం జిల్లా పాలేరు వరకు తుది దశకు పనులు చేరుకున్నాయి. అట్టి కాల్వ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 2 లక్షల 50వేల ఎకరాలలో ఆయకట్టు స్థిరీకరించడం కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. ప్రధానంగా కెనాల్ సాగునీటి సమస్య తలెత్తకుండా ఈ జిల్లాలో సీతారామ ప్రాజెక్ట్ చిన్న కాలువలను వెంటనే నిర్మించి ఈ జిల్లా రైతన్ననికి జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. పోడు భూములు సుమారు 4 లక్షల ఎకరాలు అట్లానే బీడు భూములు 4 లక్షల ఎకరాలు మొత్తం ఎనిమిది లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయని వాటికి సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఐదు ఎకరాల నుండి పైబడిన పెండింగ్ లో ఉన్న రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాలలో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. యాసంగి పంటలు నీరు అందక రైతులు లబోదిబోమని అల్లాడిపోతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని విమర్శించారు. యాసంగి పంటలకు ముందస్తుగా ప్రాజెక్టుల పూడికలు తీయాలని డిమాండ్ చేశారు. యాసంగి పంటలలో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ కాల్వ పనులపై ఈనెల 16న కొత్తగూడెంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించబోతున్నామని ఈ సమావేశానికి అఖిలపక్ష నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుక్కెరపాటి పుల్లయ్య, దొడ్డ లక్ష్మీనారాయణ, ఊకంటి రవికుమార్, సాంబశివరావు,గడ్డం సత్యనారాయణ, జగనాధం,కేశవరావు, గోపగాని లక్ష్మీనరసయ్య,గడ్డం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ని భారీ మెజారిటీతో గెలిపి గెలిపించండి

**– రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యం**

**–విలేకర్ల సమావేశంలో మంత్రి సీతక్క**

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– మహబూబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క కోరారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ డి వి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి ధనసరి సీతక్క ,పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలనీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ,ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రాహ్మయ్య ,పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం

## గత పది సంవత్సరాలుగా ఉద్యోగులు అనేక అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నారు
## ఎన్నికల్లో కోడ్ ముగిశాక దశలవారీగా ఐక్య కార్యాచరణ
## విలేకరుల సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాట చేస్తామని, ఉద్యోగుల సమస్యలు పరిష్కారమే మా అంతిమ లక్ష్యమని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు పేర్కొన్నారు.బుధవారం టి.జి.ఓ. భవన్ లో టీజీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అధ్యక్షతన నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంది కాబట్టి ఉద్యోగుల సమస్యలపై తీసుకున్న కార్యాచరణ కొంత వేగం తగ్గింది తప్ప సమస్యలపై తమ ప్రాతినిధ్యం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నిన్నటిదాకా నాయకులు గా చలామణి అయిన వారు తమ స్వార్ధ ప్రయోజనాలకు వాడుకుని ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసి నేడు మాట్లాడుతుండటం సిగ్గుచేటు అని అన్నారు. బకాయిపడిన డిఏలు 1 -7- 2022 నాటికి 6,40,000 మంది ఉద్యోగులకు 2,500 కోట్లు, రెండవ డి ఏ 01-01-2023 నాటికి 1800 వందల కోట్లు1- -7 - 2023 నాటికి 1100 కోట్లు మొత్తం 5400 కోట్లు ఉద్యోగులకు అందాలని,నాలుగవ డిఏ పిఆర్సి లో కలుస్తుంది కాబట్టి వీటన్నింటినీ దశలవారీగా ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సాధించుకుంటామని తెలిపారు.ముఖ్యంగా నగదుతో సంబంధంలేని సమస్యలు చాలా ఉన్నాయనీ,మొదటిది 317 జీవో అందులో భార్యాభర్తలు తలా ఒకచోట పనిచేస్తూ ఉన్నారని,కనీస మానవత్వం లేకుండా 317 జీవోతో ప్రభావితం అయిన ఉద్యోగులకు కౌన్సిలింగ్ కూడా నిర్వహించకుండా ఎక్కడో సంగారెడ్డి వారిని భద్రాచలంలో,సత్తుపల్లిలో అత్యంత దూరంగా పోస్టింగ్లు ఇవ్వడం తో వారి మనోవేదన అరణ్య రోదన అయిందని ఆవేదన వ్యక్తంచేశారు.

ఈ విషయమై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి సమస్యలు అన్నీ కూడా వివరించడం జరిగిందని, రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఏపీ నుండి 10 సంవత్సరాల తర్వాత నాలుగో తరగతి ఉద్యోగులను తెలంగాణకు తీసుకువచ్చిన ఘనత ప్రస్తుత టీజీవో నాయకత్వానికి చెందుతుందన్నారు. కాబట్టి ఉద్యోగులను అవమానించడం అనేది గత పది సంవత్సరాలుగా చూశామని,ఆ పరిస్థితులు మారడం కోసం ఉద్యోగుల ఆత్మ గౌరవం కాపాడటం కోసం ప్రస్తుత ఉద్యోగ సంఘాల నాయకత్వం పనిచేస్తుందని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖకు చెందిన 142 జీవోను పున: సమీక్షించాలని, మధ్యంతర భృతిని ఐదు శాతం నుండి 20 శాతం వరకు పెంచాలని, ఎన్నికల కోడ్ ముగియగానే సాధారణ బదిలీలను కౌన్సిలింగ్ పద్ధతిలో నిర్వహించి,జిల్లాస్థాయి డివిజన్ స్థాయి,మండల స్థాయి అధికారుల పట్ల అవమానకరంగా అనుచితంగా ప్రవర్తిస్తున్న కొంతమంది జిల్లా కలెక్టర్ల పైన తగు చర్యలు తీసుకోవాలి తెలిపారు. 2024 మార్చి 31వ తేదీ లోపు పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులు రీ షెడ్యూల్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఓ మహిళా నాయకురాలు సుధారాణి విజయలక్ష్మి డిపి గణేష్ సతీష్ మోదుగు వెంకటేశ్వర్లు,వేల్పుల శ్రీనివాస్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ రాష్ట్ర బాధ్యులు పి వీరస్వామి, ఎన్.వి.కృష్ణారావు పుష్ప రాజ్ వి రమేష్ సంజీవరెడ్డి నాగేశ్వరరావు రమణ మరియు టీఎన్జీవో నాయకులు కొణిదల శ్రీనివాసరావు గుంటుపల్లి శ్రీనివాసరావు, గంగవరపు బాలకృష్ణ, జైపాల్, దుర్గాప్రసాద్, తాళ్లూరు శ్రీకాంత్, వెంకట్రావు, రాజకుమార్, భీముడు, తేజావత్ శ్రీనివాస్, విజయ్, గోపయ్య, డ్రైవర్ల సంఘం నుండి ఎండి హకీమ్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నుండి బిక్కు నాయక్, అస్మత్ బేగ్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డులకు సన్మానం

**ఖమ్మం సూర్య బ్యూరో:**

ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డులు సిహెచ్. తిరుమలరాజు, ఎన్. నాగయ్య ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, హోంగార్డ్ ఆర్ ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ దత్తురామ్, హోంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు బంక శ్రీను, పి ఎల్ సి వెంకన్న, రవిబాబు గురుమూర్తి, గౌస్, పవన్, మొదలగు హోంగార్డ్ ఆఫీసర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు



# అభినందన సత్కారం

**వైరాసూర్యమేజర్ న్యూస్:**

ఖమ్మం జిల్లా వైరాలో జరిగిన 2023 24న జరిగిన నవోదయ ఫలితాల్లో ప్రతిభ చూపి సీటు సంపాదించిన మండలంలోని ఏకైక విద్యార్థిగా నిలిచిన కుదురుపాక పవన్ తేజ్ కు అభినందన సత్కారం జరిగింది ఈ యొక్క కార్యక్రమం వైరా పట్టణంలోని ప్రముఖ కేఎంఆర్ హాస్పటల్ అధినేత కే మోహన్ రావు. ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గజ్జల వెంకన్న ప్రధాన కార్యదర్శి దేవరకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్న వయసులోనే ప్రతిభ చూపడం గొప్ప విషయమని భవిష్యత్తులో మరింతగా చదువుల్లో రాణించి ఉన్న చెదుగా ఎదగాలని ఆకాంక్షించి అభినందించి సత్కరించారు ఈ కార్యక్రమంలో పవన్ తేజ్ తల్లిదండ్రులతోపాటు కుటుంబ సభ్యులతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు మాచర్ల రాంబాబు పట్టణ నాయి బ్రాహ్మణ నాయకులు కుదురుపాక శ్రీహరి గజ్జల రామకృష్ణ శ్రీకాకుళం శ్రీరంగం నంద్యాల శ్రీనివాసరావు గజ్జల నరసింహారావు మంచి కంటి శంకర్ శ్రీకాకుళం శ్రీను ఎల్లంకి సతీష్ గుండె మీద గోపి రాచమల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న కళ్యాణ కిషోర్

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (10) :**





పట్టణం లో చంద్రుపట్ల రోడ్డులో బుధవారం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మట్టా యువసేన వారి ఆధ్వర్యంలో ,ప్రతి రోజు మజ్జిగ ప్యాకెట్లను పంపిణి కార్య క్రమంలో భాగంగా బుధవారం నాటికి మూడవ రోజు కొటికలపూడి ప్రభాకర్ రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు కొటికల పూడి కళ్యాణ్ కిషోర్ సౌజన్యంతో, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యాసా శ్రీకాంత్, దోసపాటి నాగేశ్వరరావు,నల్లగట్ల కిషోర్, విజయరావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, బొల్లం ఉపేందర్ గౌడ్, బొడ్డు తిరుపతిరావు గౌడ్, మేకల సాంబశివరావు, వలసాల నరేంద్ర, జోనెబోయిన గోపాలరావు, బొల్లె పోగు రవి, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# కోటమైసమ్మ హుండీ లేక్కింపు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

దేవాదాయ ధర్మాదాయ శాఖ ఖమ్మంజిల్లాకామేపల్లిమండం కొత్త లింగాల గ్రామం శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం. సదరు దేవాలయం యొక్క హుండీలను శ్రీమతి. ఆర్. సమత పరిశీలకులు దేవాదాయశాఖ ఖమ్మం విభాగము గారి పర్యవేక్షణ లో తేది 10/04/2024 న నిర్వహణ అధికారి శ్రీనల్లమోతు శేషయ్యగారు, సమక్షంలో విప్పుట జరిగినది. సదరు హుండీలను విప్పగా రూ: 50382/- యాభై వేల మూడు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే వచ్చినవి జాతర సందర్భంగా పూజ టికెట్లపై రూ 12000/ లు వచ్చినవి. ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ బడాటి వర ప్రసాద్, బాచిమంచి. పుల్లయ్య శర్మఅర్చకులు , సిబ్బంది, భక్తులు రామిరెడ్డి జగదీశ్ రెడ్డి గారు, జి.నర్సిరెడ్డి గారు, గోపి రెడ్డి గారు,తోటకురి. శ్రీనివాసరావు , శంకరయ్య గారు టీ. కిరణ్ బాబు, పెద్ద వీరయ్య గారు, జి.చైతన్యగారు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఈద్గా ప్రార్ధన ప్రాంతాలలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్





**ఖమ్మం సూర్య బ్యూరో:**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని ఈద్గా ప్రార్ధన ప్రాంతాలలో పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఈద్గా ప్రాంతాల్లో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థనలు దృష్టిలో ఉంచుకొని బుధవారం నగరంలోని గోళ్లగూడెం ఈద్గా ప్రాంతాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. ట్రాఫిక్, పార్కింగ్, భద్రతపై నిర్వహుకులతో పాటు అధికారులతో చర్చించారు. ప్రత్యేక ప్రార్ధన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పండుగ సందర్భంగా పార్కింగ్ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## లాప్టాప్ కు ఆర్థిక సహాయంఅందజేత

**వైరాసూర్యమేజర్ న్యూస్:**

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి అద్వర్యం లో బీటెక్ చదువుతున్న విద్యార్థి వైరా కు చెందిన ఫణితి నేహశ్రీ కు లాప్టాప్ అందించారు ఈ కార్యక్రమం లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ . మాట్లాడుతూ వైరా గ్రేట్ విజన్ క్లబ్ మరియు లయన్స్ విద్యా ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు లాప్టాప్ లు అందజేయటం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో జియంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు,ఆర్సీలగడపాటిప్రభాకరరావు , తోటకూర శ్రీకాంత్ , గంగవరపు కిషన్ ,వుయ్యురు రామకృష్ణ , జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు



# పల్లె దవాఖానా లో వైద్య సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి!

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 10:**

పల్లె దవాఖానలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వి. వెంకటయపాలెం గ్రామంలోని పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. షుగర్, బి పి. వ్యాధిగ్రస్థులకు ప్రతి నెలా మందులు ఇవ్వాలన్నారు. వ్యాధినిరోధక టీకాలు ఎంతమంది పిల్లలకు ఇచ్చినది, ఇంకా ఎంత మందికి ఇవ్వాల్సింది అడిగి తెలుసుకున్నారు. వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాల్సిన ప్రతి ఒక్క పిల్లవాడికి అందించాలన్నారు. పాము, కుక్క కాట్లకు మందులు అందుబాటులోఉంచాలన్నారు. ఇడిడి చార్ట్ ప్రదర్శించాలన్నారు. గర్భిణులకు అవసరమైన పరీక్షలు సమయానుసారం చేయించాలని ఆయన తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు.

చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఎండ వేడి నుంచి కనీస జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పట్టణాలు, గ్రామాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలను వేసవి జాగ్రత్తలపై అవగాహన పరచాలని అధికారులను సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాలతీ, డాక్టర్ బాలకృష్ణ మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# ఓటుహక్కు ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

ఓటుహక్కు యొక్క ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తహశీల్దార్ పున్నం చందర్ సూచించారు. స్థానిక కేజీబీవీ విద్యాలయంలో బుధవారం ఓటుహక్కు వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులంతా ఓటుహక్కును సమర్ధవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే సీ విజిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్. రాజు, పంచాయతి కార్యదర్శి దామల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# జమలాపురం ఆలయంలో బ్రహ్మోత్సవాలు..

**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ చిన్న తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం ..శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవం లో భాగంగా రెండవ రోజు బుధవారం యాగశాల లో ఆవాహిత సర్వ. దేవతల పూజా, మండ పారాధనలు, అగ్ని మధనం వంటి వైదిక ప్రక్రియలు జరిపిన తరువాత సర్వతో భద్ర మండపం నందు కలిశస్థాపన వేద మంత్రొచ్చారణల తో నిర్వహించారు.దతెల్లవారుజామున సుప్రభాత సేవ ప్రాత:కాల అర్చన నీరాజన మంత్ర పుష్పములు అనంతరం ఉదయం గోపూజ నిర్వహించారు.ఏడు రోజుల పాటు సప్తాహ్నికముగా ఋగ్వేద హవనం జరుగును. ఈ కార్యక్రమమును దేవస్థానము వేద పండితులు స్వయముగా ఉప ప్రధానార్చకులు శ్రీ ఉప్పల విజయదేవ శర్మ పర్యవేక్షణలో నిర్వహించినారు. యాగశాల కర్తగా శ్రీ ఉప్పల రాజీవ్ శర్మ దంపతులు ఈ సంవత్సరం బాధ్యతలు చేపట్టారు. సాయంత్రం 6 గంటల నుండి శ్రీ స్వామి వారు ఉభయ దేవేరులతో కలిసి అశ్వవాహనం పై భక్తుల జయ జయ ధ్యానములు, గోవింద నామస్మరణలతో మూడుసార్లు గిరిప్రదక్షిణ నిర్వహించారు. వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదము వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జగన్ మోహన్ రావు, పర్యవేక్షకులు కె.విజయ కుమారి, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఉప్పల వెంకట జయదేవ శర్మ, అర్చకులు, సిబ్బంది గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.





# త్రాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలి






**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 10:**

త్రాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని, ప్రజలకు ఎక్కడా, ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నూతన జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వేసవికాలం పూర్తి చేసుకోని వర్షాలు వచ్చేవరకు త్రాగునీటి సరఫరా అంశంపై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో త్రాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. వార్తా పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక, నీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు, నీటి పునరుద్ధరణ వివరాలు తెలియజేయాలని అన్నారు. త్రాగునీటి సంబంధించి ప్రజలు ఎక్కడ ఆందోళనలు చేయాల్సిన అవసరం లేకుండా చూసుకోవాలని సీఎస్ తెలిపారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉన్నామని, ఇటీవల సామాజిక మాధ్యమాల్లో, వార్తా పత్రికలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందుల గురించి వచ్చిన అంశాలను, వాటికి గల కారణాలు, ఆ సమస్యలను పరిష్కరించిన తీరు వివరాలను సీఎస్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి జిల్లాలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకమైన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, క్షేత్ర స్థాయిలో వచ్చే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి రెగ్యులర్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని అన్నారు. పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలు, టెయిల్ ఎండ్ ప్రాంతాలకు త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, పట్టణాలలో, గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని సిఎస్ పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరా లో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి, వాటిని సత్వరం పరిష్కరించే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని సీఎస్ పేర్కొన్నారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు అంశాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర పై పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు అంశంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే త్వరితగతిన సంబంధిత రైతుకు చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలకు కనీస మౌళిక సదుపాయాల కల్పన పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు, తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో మౌళిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ నియమించాలని, పాఠశాలలో మౌళిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పాఠశాలలో అవసరమైన పనులు పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే ముందే పూర్తి చేయాలని సీఎస్ సూచించారు.

వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన మీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు. వడ గాల్పులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ గాల్పులు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, మిషన్ భగీరథ సిఇ శ్రీనివాస్, ట్రాన్స్ కో ఎస్ఇ సురేందర్, డిఆర్డిఓ సన్యాసయ్య, జడ్పి సిఇఓ వినోద్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతీ, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, సివిల్ సప్లయ్స్ డి ఎమ్ శ్రీలత, డిఇఓ సోమశేఖరశర్మ, ఇరిగేషన్, మిషన్ భగీరథ, మున్సిపల్ ఇఇలు మంగళంపూడి వెంకటేశ్వర్లు, పుష్పలత, కృష్ణ లాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలను కలవనివ్వని అధికారులు

**అధికారుల తీరుపై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపిన కార్యకర్తలు.**
**అభ్యంతరం తెలిపిన బి.జే.పి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు : కలెక్టర్ కు ఫోన్ లో ఫిర్యాదు**




**ఖమ్మం (సూర్య బ్యూరో):మేజర్ న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారపర్వంలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కలవాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి తాండ్ర వినోద్ రావు చేసిన ప్రయత్నాన్ని ఇద్దరు రెవెన్యూ అధికారులు అడ్డుకుని ఆటంకం కలిగించారు. ప్రచారంలో భాగంగా అభ్యర్థులు ఓటర్లను కలవడం సర్వ సాధారణం. ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్న వినోద్ రావు బుధవారం ఉదయం వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలంలోని 100 రోజుల ఉపాధి హామీ కూలీలను కలవాలని, ఎండ నుంచి ఉపశమనం కోసం మజ్జిగ పంపిణీ చేయాలని భావించారు. చెరువులో పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లాలని అనుకుని కాన్వాయ్ ను ఆపారు. రోడ్డు మీద వాహనంతో ఉన్న మండల తహసీల్దార్ హుస్సేన్ వారిని నిలువరించారు. అనుమతి లేకుండా వెళ్లడానికి వీల్లేదని వాదనకు దిగారు. వినోద్ రావు ప్రచార బాధ్యతలు నిర్వహిస్తున్న పవన్ వెంటనే సంబంధిత అనుమతి పత్రాలను చూపించారు. అయినా అయన ఎవరెవరికో ఫోన్లు చేస్తూ కాలయాపన చేయడం బీజేపీ కార్యకర్తల్లో అసహనాన్ని పెంచింది. ఆ అధికారి కావాలని ఇబ్బంది కలిగిస్తున్నారని భావించిన కార్యకర్తలు జై శ్రీరామ్ నినాదాలు చేశారు. ఇంతలో చెరువు పనులు చేయిస్తున్న మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారిణి రోజా రాణి వడివడిగా వచ్చి అనుమతి లేకుండా కూలీలను కలవడానికి వీల్లేదని వాదించారు. ముందస్తు అనుమతులు ఉన్నా ప్రచారాన్ని అడ్డుకోవడం పద్ధతి కాదని బీజేపీ అభ్యర్థి వినోద్ రావు వాదించారు. బీజేపీ ఎన్నికల ఇన్చార్జి జీ విద్యాసాగర్ జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవాల్సిందిగా కోరారు. "ఒక్క రెండు నిమిషాలు కూలీలను కలిసి కేంద్రంలో నరేంద్రమోదీ 200 రూపాయల నుండి 300 రూపాయలు ఉపాధి హామీ కూలీని పెంచిన విషయాన్ని తెలియజేయాలనుకున్నామని ఇద్దరు అధికారులు మమ్మల్ని అడ్డుకున్నార్నారు. ఈ ధోరణిని చూస్తూ ఊరుకోమని వినోద్ రావు, జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అనంతరం విలేఖరులతో అన్నారు. ఇద్దరు అధికారుల ధోరణి మూలంగా బీజేపీ కాన్వాయ్ కూలీలను కలవకుండానే ముందుకు వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు

# అబ్దుల్ కలాం సేవ రత్న బెస్ట్ అవార్డు పత్రం

**మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం సేవరత్న అవార్డు అందుకోనున్న : సీనియర్ జర్నలిస్ట్ బాబురావు**

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
ఏప్రిల్ 10 ఖమ్మం నగరం ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ మోటపోతుల బాబురావు మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం సేవ రత్న బెస్ట్ అవార్డును గురువారంఅందుకోవటం జరుగుతుందని చెప్పారు. హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఉదయం 10 గంటలకు చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారిచే ఈ అవార్డును అందుకొనున్నట్లు బాబురావు వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 సంవత్సరాలకు పైగా జర్నలిస్టుగా నీతి నిజాయితీగా నిబద్ధతతో అంకితభావంతో పనిచేసే పత్రిక రంగంలో ఎనలేని సేవలు అందించడం జరిగిందని అందుకుగాను గుర్తించినటువంటి చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారు గొప్ప మేధావి సైంటిస్ట్ స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం సేవా రత్న అవార్డుకు ఎంపిక చేయటం తమకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. తాను పత్రికా రంగంలో పనిచేస్తూ స్వచ్ఛంద సేవ రంగంలో కూడా తమకున్న శక్తి మేర వృద్ధులకు వికలాంగులకు అందులకు నిరుపేద విద్యార్థులకు ఎన్నో రకాలుగా సేవలందించడం జరిగిందని చెప్పారు. సమాజంలో తమకున్న అవకాశం మేరా సమాజ మేలుకోరి







పని చేసినందుకు ఈ విధమైనటువంటి గౌరవం పురస్కారాన్ని అందుకోవటం తమ అదృష్టంగా భావిస్తున్నానని ఈ అవార్డుతో తమ బాధ్యత మరింత పెరిగిందని రానున్న కాలంలో మరింత సేవ దృక్పథంతో ముందుకు సాగుతానని బాబురావు చెప్పారు ఇటువంటి అవకాశం కల్పించి సేవ రత్న అవార్డు అందిస్తున్నటువంటి ప్రముఖులకు సంస్థకు తమ కృతజ్ఞతలు చెప్పారు

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రాయల

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...**
తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదర సోదరీ మణులందరికీ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అందులో భాగంగా,ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లిలందరూ , సుఖ సంతోషాలతో, జరుపుకోవాలని, రాష్ట్రంలో ప్రతీ ముస్లిం సోదరుల కుటుంబాలు ఆ అల్లా దీవెనలతో కుటుంబంలో ప్రతీ ఒక్కరూ, ఆయురారోగ్యాలతో అనునిత్యము వర్ధిల్లుతూ వారు నమ్ముకున్న అల్లా దీవెనలు వారి పట్ల అన్ని విధాలుగా, ఉండాలని



రాయల నాగేశ్వరరావు కోరారు .నెల రోజుల పాటు వారు నిండు మనస్సు తో, నిండు హృదయంతో ,దేవుని సేవలో పాల్గొని,అనంతరం జరుపుకునే రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని , అన్ని విధాలుగా ఆ అల్లా దీవెనలు మీపై ఉండాలని, అదే విధంగా ఉంటాయని వారు కోరారు.

## ఎలక్ట్రికల్ బైక్ షోరూం ను ప్రారంభించిన షో రూమ్ చైర్మన్ బుచ్చిరెడ్డి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:**
మండల కేంద్రంలో ఏ డి యం యస్ ఎలక్ట్రికల్ బైక్ ను షోరుమ్ అధినేత (చైర్మన్) బుచ్చిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తు తరంలో మన వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు మన దేశ సంపదలో సగభాగం పెట్రోల్, డీజిల్ మీదే వినియోగదారుల కుటుంబాలు ఆర్థికంగా, బలోపేతం కావటం లేదని , దీనితో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే



విద్యుత్ వాహనాలను వాడాలని చెప్పి ఆయన వాహనదారులను కోరారు. ఈ వాహనాలను వాడటం వల్ల ప్రజల ఆర్థిక స్థితి మెరుగుపడటంతో పాటు, భవిష్యత్ తరాలకు మంచి జీవితాన్ని ఇచ్చిన వాళ్ళం అవుతామని,ఎడిఎంఎస్ కంపెనీలో నాణ్యమైన వాహనాలు మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో తెచ్చామని, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని , అన్నారు. ఈ షోరూం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు షోరూం యజమాని బుచ్చి రెడ్డి సి అండ్ ఎఫ్ సంతోష్ కుమార్ , రామకృష్ణ , వీరారెడ్డి ,నారాయణ , వెంకటేష్ , భూక్య చంద్రుని నాయక్ , ధరావత్ నరేష్ , అమరగాని రాములు ,బైరి రమేష్ , కారంగుల రమేష్ , తేజావత్ వసుపతి , తేజావత్ భాస్కర్, జరుపుల బద్రు, మండల ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ , భారీభద్రం, మాజీ సర్పంచ్ చెన్నా మోహన్, దామోదర్ రెడ్డి, అర్వపల్లి జనార్దన్,మల్లికార్జున్ హాజరయ్యారు.




## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లా ముస్లిం సోదరులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని అభిలషించారు, మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనమని,రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొందించాలని ఆకాంక్షించారు.

## వి.ఎస్.కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుళ్లూరి జన్మదిన వేడుకలు



ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :మండలం లోని జమలాపురం గ్రామం ఖమ్మం పట్టణానికి చెందిన గ్రానైట్ వ్యాపారవేత్త తుళ్ళూరి కోటేశ్వరరావు జన్మదిన వేడుకలను వివిస్కే ఫౌండేషన్, గ్రామస్తులు, అభిమానుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలాజీ భవన్,గ్రామ తండాలో కేక్ కట్ చేసి,వృద్ధులకు పండ్లు మిఠాయిలు పంచి పెట్టారు. వీఎస్కే ఫౌండేషన్ నిర్వాహకులు కాపర్తి సతీష్,పాతూరి శ్రీనివాసరావులు మాట్లాడుతూ గ్రామంలో ఆలయానికి దాతగా ఎన్నో దైవిక కార్యక్రమాలు చేస్తూ,గ్రామాభివృద్ధిలో పాలు పంచుకుంటూ,గ్రామంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటే సహాయసహకారాలు అందిస్తున్న తుళ్లూరి కోటేశ్వరరావు పుట్టినరోజు వేడుక నిర్వహించడం ఆనందకరమైన విషయమన్నారు. స్వగ్రామం పై మక్కువ ఉండటమే గాని,గ్రామానికి,గ్రామ ప్రజలకు సేవ చేయడం అందరికీ సాధ్యపడదని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎస్కే ఫౌండేషన్, కే.ఎన్.ఆర్ ఫౌండేషన్, సభ్యులు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దశ దిన ఖర్మకు హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ నేతలు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (10) :**
మండల పరిధి పుల్లయ్య బంజరు రోడ్డులో నివాసము ఉంటున్న, మేజర్ గ్రామ పంచాయతీ మొదటి వార్డు సభ్యులు, దార్ల నరసింహారావు, మాతృ మూర్తి, దార్ల బంగారమ్మ ఇటీవల మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే . అందులో భాగంగా, బుధవారం ఆమె దశ దిన ఖర్మ కు సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు, డాక్టర్ మట్టా, రాగమయి, దయానంద్ విజయకుమార్ ల ముఖ్య అనుచరులు యాసా శ్రీ కాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బంగారమ్మ గృహానికి వెళ్లి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో యాసా శ్రీకాంత్, మేకల సాంబశివరావు (కాంగ్రెస్) , నోటి కృష్ణారెడ్డి,పసుపులేటి శ్రీనివాసరావు, నల్లగట్ల కిషోర్ (మిమిక్రీ), బొల్లెపాగు రవి, బొడ్డు ఉపేంద్ర గౌడ్, తోట సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, బొల్లం తిరుపతిరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దు...

- కొనుగోలు కేంద్రాలను పరిశీలన..
- ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలి..
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.బాబురావు..







అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - అన్నదాతలు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మవద్దని, ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.బాబురావు అన్నారు. మండలంలోని పలు పంచాయతీలలో గుంపెన సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాలలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన నిబంధన ప్రకారం కేంద్రాల వద్దకు ధాన్యాన్ని రైతులు తీసుకురావాలని సూచించారు. తేమశాతం 17 వచ్చేవరకు ఆరబెట్టుకున్న తర్వాత వ్యవసాయ శాఖ అధికారి వద్ద టోకెన్ తీసుకోవాలని సూచించారు. రైతులు మండలం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆయన పెద్దిరెడ్డిగూడెం రైతు వేదికలో నియోజకవర్గంలోని డివిజన్ -మండల వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పామాయిల్ పంటను ప్రోత్సహించి సాగుపై రైతులకు అవగాహన కల్పించి సాగు విస్తీర్ణం పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శీలం చంద్రశేఖర్‌రెడ్డి, టెక్నికల్ ఏవో బి.సాయినారాయణ, ఏవోలు ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్ఆర్ ట్రస్ట్ సహకారంతో రంజాన్ తోఫాల పంపిణి



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) - మున్సిపాలిటీ పరిధిలోని పంజాబ్ గడ్డ 8వ వార్డులో ముస్లిం సోదరిమణులకు టిఎన్ఆర్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో రంజాన్ సేమియా తోఫాలు ఆ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య బుధవారం పంపిణీ చేసారు. అనంతరం జమలయ్య మాట్లాడుతూ ముస్లిం సోదరులు సోదరీమణులు నెల రోజులు పవిత్రమైన ఉపవాస కఠిన దీక్ష చేసి 31 రోజున నెలవంక కనపడగానే రంజాన్ పండగ జరుపుంటారని తెలిపారు. పెద కుటుంబాలైన ముస్లిం సోదరీమణులకు శారీస్ సేమియాలు పంపిణీ చేసి వారికి ఆర్థికంగా చేయూతనివ్వడమే తమకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు సౌకతలి, సైదు, బస్తి పెద్దలు రంగారావు, దాసు, కోటేశ్వరరావు, ముస్లిం సోదరిమణులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో ఘనంగా కానూరు వర్ధంతి

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు కానూరి వెంకటేశ్వరరావు 9వ వర్ధంతి మండల కేంద్రమైన టేకులపల్లిలో ఘనంగా నిర్వహించినట్లు బుధవారం తెలిపారు. చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం బి.నర్సింగ్ అధ్యక్షతన జరిగిన సభలో నోముల భానుచందర్ మాట్లాడారు. దోపిడీకి వ్యతిరేకంగా, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, పీడిత ప్రజలను ఏకం చేసేందుకు కానూరి రచించిన పాటలు, నాటికలు ఎంతగానో తోడ్పడ్డాయని నేడు దేశాన్ని బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు ఫాసిస్టు చర్యలతో నిర్బంధ కాండను కొనసాగిస్తున్న సమయంలో ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తున్న సందర్భంలో దేశ సంపద ను వనరులను దోచిపెడుతున్న దానికి వ్యతిరేకంగా ఆదివాసీ,గిరిజన,పీడిత ప్రజలు చేస్తున్న పోరాటాలను తీవ్రంగా అణిచివేస్తున్న సందర్భంలో అత్యంత సూటిగా పదునుగా విమర్శలు చేసే కానూరి లేకపోవడం సమాజానికి ప్రజలకు ఎంతో నష్టకరమైందన్నారు. జీవితాంతం పీడిత ప్రజల తరఫున ప్రజాకవిగా నిలబడి ఆదర్శమూర్తి కానూరి తాత అని ఆయనకు అత్యున్న త అవకాశాలను అందించేందుకు పాలకులు చూపించినప్పటికీ కూడు, గూడు నీడలేని పీడతల కోసం జీవి తాంతం రచయితగా, కళాకారుడుగా నిలిచాడని ఆయన నిజమైన ప్రజల కవి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నోముల కళావతి, నాయకులు భూక్య నర్సింగ్, పివైఎల్ టేకులపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు భూక్య. లక్ష్మణ్, తోటకూరి. సతీష్, బాణోత్. క్రాంతి, కిరణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం సోదరులపై అల్లాహ్ కరుణ కటాక్షాలు ఉండాలి

**- జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు.**



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) - రంజాన్ మాసంలో కఠినమైన ఉపాసదీక్షలను పఠించి నేడు రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలోనే ముస్లిం సోదర సోదరీమణులపై అల్లాహ కరుణ కటాక్షాలు ఉండాలని ఆయన కోరారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ఉపవాస దీక్షలను విజయవంతంగా ముగించిన ముస్లిం సోదర సోదరీమణులు, వారి కుటుంబాలతో ఈద్-ఉల్-ఫితర్‌ను ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా రంజాన్ వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - మత సామరస్యాన్ని చాటి చెప్పే విధంగా ముందస్తు రంజాన్ వేడుకలను బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలం ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. రంజాన్ విశిష్టతను విద్యార్థులకు తెలియ చెప్పడంతో పాటు రంజాన్ ప్రార్థనలు నిర్వహించి పరస్పరం ఈద్ ముబారక్ చెప్పుకునే కార్యక్రమాన్ని విద్యార్థులతో నిర్వహించారు. హెచ్ఎం జ్యోతిరాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో టీచర్ శౌరి ఇన్నయ్య, పేరెంట్స్ టీచర్స్ కళ్యాణి, శ్వేత పాల్గొన్నారు.



# వేతనాలు చెల్లించని కాంట్రాక్టర్స్‌పై చర్యలు తీసుకోవాలి

**- పనివేళలో మార్పులపై ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృతజ్ఞతలు**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొంతమంది కాంట్రాక్టర్స్‌పై చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం నాడు కార్పొరేట్ లో కాంట్రాక్ట్ కార్మికుల పని ప్రదేశాలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కృష్ణయ్య ఉగాది, రంజాన్ పండగల నేపథ్యంలో వేతనాలు అందక కొంతమంది కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సమస్యను సింగరేణి అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతినెల కొంతమంది కాంట్రాక్టర్లు ఏదో కారణాలను చూపించి వేతనాలు సకాలంలో చెల్లించకుండా కాంట్రాక్ట్ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తుంటే సివిల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటం సరికాదని విమర్శించారు. ప్రతి చిన్న విషయానికి కాంట్రాక్ట్ కార్మికులపై చర్యలు తీసుకునే అధికారులు వారి వేతనాల సమస్యపై ఎందుకు స్పందించడం లేదన్నారు. ప్రస్తుతం ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికుల పనివేళలో మార్పులను చేయాలని వడదెబ్బకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని చేసిన విజ్ఞప్తి మేరకు కొత్తగూడెం కార్పొరేట్‌లో సోమవారం నుండి పనివేళలో మార్పులు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందిస్తున్నందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అందరికీ మజ్జిగ ప్యాకెట్లను సరఫరా చేయాలని, ప్రతిరోజు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పూర్తిస్థాయిలో అందించాలని, ఎండల నేపద్యంలో కాంట్రాక్ట్ కార్మికుల రక్షణను వదిలేసి తీవ్రమైన ఎండలో ఒత్తిడి చేసి పని చేపించాలనే ఆలోచన విరమించుకోవాలని కృష్ణయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఎం.చంద్రశేఖర్, కే.నరసింహారావు, వినోద, శాంత, పద్మ, లక్ష్మి, రమణ, అప్పారావు, పాల్గొన్నారు.

# అందరిచూపు కల్పవృక్ష నారసింహుని వైపే



– ఇక్కడ ముడుపులు కోరిక తీరినట్లే...

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి దివ్య క్షేత్రంలో ఎన్నో లీలలు చూపుతున్న దేవుడు కల్పవృక్ష నారసింహుడు. ఎంతో విశేషమైన ఈ భద్రాద్రి పుణ్యక్షేత్రంలో సాక్షాత్తు ఆ లక్ష్మీనారసింహుడు ప్రసాదించిన కల్పవృక్ష నారసింహ సాలగ్రామ మూర్తి చూపుతున్న లీలలు ఎన్నో ఇక్కడ ముడుపులు కడితే కోరిన కోర్కెలు నెరవేరతాయని భక్తుల విశ్వాసం. భద్రాచలం రామ దర్శనం కొరకు వచ్చే భక్తులు సైతం కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్ష నారసింహ స్వామి వారిని దర్శిస్తూ తరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ ఇక్కడ కొలువైన దేవుడు సాక్షాత్తు లక్ష్మీనారసింహ స్వామి వారి వరప్రసాదమని అందుకే ప్రతి నిత్యం వందల మంది భక్తులు ముడుపులు కట్టి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారని అన్నారు .అందుకే ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా దేశ నలుమూలల నుండి భక్తులు రావడంతో ఆశ్రమ ప్రాంగణం అంతా జన సంద్రాన్ని తలపిస్తున్నదని ప్రతినిత్యం సామాన్య ప్రజానీకంతో పాటు విఐపి లు సైతం క్యూ కడుతూ స్వామివారికి ముడుపులు కట్టి పూజలు చేయడం జరుగుతున్నదని సాలగ్రామ తీర్థం తీసుకుంటే మంచిదని, భక్తులు ప్రతినిత్యం సాలగ్రామ తీర్థం కొరకు పోటీ పడుతూ వస్తున్నారన్నారు. అంతేకాకుండా కోరి కొలిస్తే భక్తుల పాలిట కొంగు బంగారంగా కోర్కెలు తీరుస్తున్న దేవ దేవుడు ఆ కల్పవృక్ష నాసింహుడని అందుకే అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తూ తరిస్తున్నారన్నారు. ఎన్నో మహిమలు చూపుతున్న కల్పవృక్ష నారసింహ సాలగ్రామ మూర్తి దర్శనం కొరకు వచ్చే భక్తులకు ప్రతి నిత్యం అన్నప్రసాదాన్ని అందిస్తున్నామని సుదూర ప్రాంతాలనుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి అన్నారు.

## విద్యార్థి సంఘాలకు అండగా నిలుస్తాం

– ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఎన్ఎస్‌యుఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులకు చేస్తున్న సేవలకు గుర్తించి ఎమ్మెల్సీ, రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ చేతుల మీదుగా భద్రాది కొత్తగూడెం జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు అజ్మీర సురేష్‌నాయక్ మెమెంటో అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి సంఘాలన్నింటికీ అన్ని విధాలుగా అండదండగా ఉంటామని అజ్మీర సురేష్‌నాయక్ తెలియజేశారు. అంతేకాకుండా ఏ దేశ భవిష్యత్తు అయినా సరే విద్యార్థుల మీదే ఆధారపడి ఉంటుందని నాణ్యమైన విద్య అందిన దేశం పురోగతి సాధిస్తుందని తెలిపారు.

## తండ్రి సంతాప సభల నిర్వహణకు బిక్షాటన చేస్తున్న మాజీ నక్సలైట్ గణేష్



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– తండ్రి కోరం జగ్గయ్య దశదినకర్మలు సంతాప సభలు నిర్వహణకు మాజీ నక్సలైట్ గణేష్ మండల కేంద్రంలో బిక్షాటన చేపట్టారు. మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు సిరి నోముల వజ్రేశ్వరరావు దశదినకర్మల నిమిత్తం పాతిక కేజీల బియ్యం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తన తండ్రి కోరం జగ్గయ్య పీడిత ప్రజల విముక్తి కోసం40 ఏళ్ల పాటు ఉద్యమం చేశారని దున్నే వాడికి భూమి అనే నినాదంతో ఇచ్చారని పోడు భూములు కొట్టిచ్చారని ఇలా అనేక ఉద్యమాలు చేస్తున్న సమయంలో తానూ నాన్న జగ్గయ్య బాటలోనే ఉద్యమ దారి పట్టవలసి వచ్చిందన్నారు. ఆ సమయంలో సొంత భూములను కోల్పోయి నిర్వాసితులమయ్యామని లొంగిపోయిన తరువాత ప్రభుత్వం నుంచి ఇటు పార్టీ నుంచి కానీ ఎటువంటి జీవన భృతి కలగలేదని నేడు పేదల కోసం పోరాటాలు చేసిన తన తండ్రి దశదినకర్మ గాని సంతాప సభలకు గానీ డబ్బులు లేక అవసరం లేక దీక్షాటన చేయవలసి వచ్చిందని అన్నారు. ఈ బిక్షాటన ద్వారానైనా తన తండ్రి సంతాప సభలు నిర్వహించాలని మండల కేంద్రంలో ఈ విధంగా బిక్షాటన కార్యక్రమం చేపట్టానన్నారు.

## వీ.కే-7 ఇంక్లైన్ మైన్ సమస్యలను పరిష్కరించండి

– ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కొత్తగడెం ఏరియాలోని వీ.కే-7 మైన్ మూతపడ నున్నందున అక్కడ చేసే ఉద్యోగులను ఇక్కడే ఉండే విధంగా చూడాలని, సూపర్వైజర్లను ఇక్కడే ఓ.సీలలో సర్ఫేస్లో ఉండేటట్టు చూడాలని ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ కోరారు. బుధవారం రజాక్ ఆధ్వర్యంలో వీ.కే-7 ఇంక్లైన్ మైన్, ఫిట్ కార్యదర్శి ఖమ్మంపాటి కోటేశ్వరావు, నాయకులు యాక్టింగ్ మేనేజర్, అభిలాష్‌తో వీ.కే-7 ఇంక్లైన్ మైన్ సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా అభిలాష్ మాట్లాడుతూ ఉద్యోగులు పని స్థలాలలో సేఫ్టీతో పని చేసే విధంగా కృషి చేయాలని, ఉద్యోగుల సంక్షేమంలో సహాయ సహకారాలు అందించాలని, తెలియజేశారు. రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల పక్షాన ఉండి కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తామని, ఉద్యోగులకు సంబంధించిన సమస్యలపై ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె.గౌస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐమంత్స్, ఫిట్ కార్యదర్శి, ఎండి.సత్తార్‌పాష, ఐఎన్టియుసి, నాయకులు వల్లాల శంకర్, గోవర్ధన్, డేవిడ్, బాలేరు, హిమానిష్, భాగం శ్రీను, రాందాస్, బషీర్, గడ్డం వెంకన్న, పి.వెంకటేశ్వర్లు, రఫీ, లక్ష్మణ్, దేవా, రాములు, గొగ్గల శ్రీనివాస్ ఫిట్ కమిటీ మెంబర్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నుండి బీజేపీలోకి చేరికలు

–కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీతారాం నాయక్



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) మండలపరిధిలోని మర్కోడు గ్రామం నుండి వివిధ పార్టీల నుండి పలువురు బీజేపీ పార్టీలో చేరడం జరిగిందని బీజేపి జిల్లా నాయకులు సిరినోముల వజ్రేశ్వరావు ప్రకటణ ద్వారా తెలిపారు. వీరికి బీజేపీ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో ప్రజానీకానికి సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు తన గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ కార్యకర్తలను నన్ను నమ్ముకున్న అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. గ్రామలల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పినపాక ఇంచార్జీ అజ్మీరా కృష్ణవేణి, అసెంబ్లీ కన్వీనర్ పున్నం భిక్షపతి, మండలాల అధ్యక్షులు తాటికొండ శ్రీనువాసచారి నాగేశ్వరావు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలి



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం ఈ నెల 14 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ డి.జగదీశ్వర్ ప్రసాద్ అన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో మండల వ్యాప్తంగా ఉన్న పోలింగ్ బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ 80 సంవత్సరాలు నిండిన వృద్ధులు, నడవలేని వికలాంగులకు హోమ్ ఓటింగ్ దరఖాస్తులు అందజేయాలన్నారు .స్వీప్ కార్యక్రమాల్లో గ్రామ రెవెన్యూ సహాయకులు, పదోన్నతి పొందిన అధికారులు గ్రామ బూతు స్థాయి అధికారులతో కలిసి పాల్గొంటారని, 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులకు ఫాం-6 ద్వారా ఓటు నమోదు చేయించాలని, కొత్తగా పెళ్లి అయి వెళ్ళిపోయిన మహిళలకు ఫామ్ 8 ద్వారా ఓటు బదిలీ చేయించాలని, పెళ్లయి వచ్చిన మహిళలకు ఫామ్-6 ద్వారా ఓటు నమోదు చేయించాలన్నారు. గ్రామంలోని నాయకులు, అధికారులు, రాబోయే ఎన్నికల్లో పోటీ అభ్యర్థులు, ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఓటర్ నమోదును, బిఎల్ఓ వద్ద, ఆన్లైన్లో ఈసీఐ.జిఒవి.ఐఇన్ లో పరిశీలించుకోవాలని, ఓటు హక్కు నమోదు కాకపోతే ఈ నెల 14వ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రామభద్రయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కొప్పుల మధుసూదన్‌రావు, ఏఎస్ఓ దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## రామంజి గూడెం తునికిబండ్ల గ్రామ యూత్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నీ

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని రామంజి గూడెం తునికిబడల గ్రామ యూత్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ప్రారంభమైంది. గుండాల ఆళ్ళపల్లి మండలాల స్థాయిలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్లో సుమారు 38 జట్లు పాల్గొంటున్నాయి. ఈ టోర్నమెంటును గ్రామ పెద్దలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి రూ 10116 లు, ప్లస్ షీల్డ్ ను ఉపాధ్యాయుడు తాటి సూరయ్య, అలాగే ద్వితీయ బహుమతి రూ 7116 లు ప్లస్ షీల్డ్ ను మండల కేంద్రానికి చెందిన భారతీ ఫెర్టిలైజర్స్ అధినేత గౌరిశెట్టి శ్రీనివాసరావు అందజేయనున్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ ఖర్చుల కు మండల కేంద్రానికి చెందిన వ్యాపారస్తులు అబ్బు నాగేశ్వరరావు బూరు గడ్డ రాములు అనుమోల వెంకటేశ్వరరావు సంకప్రభాకర్ లు ఆర్థిక సహాయాన్ని అందజేశారని టోర్నమెంట్ నిర్వహణ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గొగ్గల లక్ష్మయ్య, సాదిక్, పూనెం క్రిష్ణ, అనిల్ గోగ్గల శేఖర్, పూనెం మధు, పూనం నీలం, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం





**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్)** – రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్ అన్నారు. బుధవారం గుండాల మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించిన ఆయన నరసాపురం తండా నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తూ దేశంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. భారతీయ జనతా పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని అందుకే ఈ దఫా జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి తిరిగి అధికారం కైవసం చేసుకుంటుందన్నారు. తాను తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి ఉద్యమానికి బాసట వేసి ముందుంటే బిఆర్ఎస్ నాయకులు తనకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. గతంలో 2014 నుండి 2019 వరకు పార్లమెంట్ సభ్యునిగా కొనసాగిన సందర్భంలో ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి అనేక అభివృద్ధి కార్యక్రమాల మంజూరికి కృషి చేశానన్నారు. ఏకలవ్య మోడల్ స్కూల్‌తోపాటు గిరిజన విశ్వవిద్యాలయం, జాతీయ రహదారులతోపాటు మారుమూల ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించానన్నారు. దేశం మార్పు కోరుకుంటుందని ఆ మార్పులో భాగంగానే బిజెపి నరేంద్ర మోడీ సారథ్యంలో హ్యాట్రిక్ సాధించి మళ్లీ ప్రధాని అవుతాడని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రానికి చేసిందేమీ లేదని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో బిక్షపతి,శ్రీరాం సమ్మయ్య, అజ్మీర కృష్ణవేణి, ఐలయ్య, చంద్రయ్య, శివప్రసాద్, సోలం సతీష్, ఉదయ్, ప్రకాష్, వెంకటేశ్వర్లు, జయమ్మ, వీరస్వామి, నరసింహారావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నరసాపురం తండా గ్రామానికి చెందిన 50 కుటుంబాలు బిజెపిలో చేరారు.

## జూపల్లి యువసేన ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి చేయూత



అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)–జూపల్లి రమేష్ అన్న యువసేన ఆధ్వర్యంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి చేయూతనందించారు. మండల పరిధిలోని ఆసుపాక కాలనీకి చెందిన కట్టం రాముడుకు చెందిన ఇల్లు విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోవడంతో బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. కాగా బుధవారం బాధిత కుటుంబాన్ని జూపల్లి రమేష్ అన్న యువసేన పరామర్శించి తమవంతుగా 50కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.4400ల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కునుసోత్ లింగయ్య, నల్లపు భాస్కరరావు, పేరం రఘు, నల్లపు సుబ్బారావు, రామకృష్ణ, పసుపులేటి రాము, తాడేపల్లి నాగేశ్వరరావు, బిర్రం నాగు, వీర్నాల నాగు, షేక్ కరీమ్, యర్రంశెట్టి రవి, మల్లి, రామారావు, వంశి, దావీదు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో సందడి చేసిన ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి జాతర వేడుకలు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ క్రమంలో అమ్మవారిని జారె దంపతులు దర్శించుకొని పూజలు చేశారు. పురోహితులు స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం జారె జాతరలో కలియ తిరిగి అందరిని ఆప్యాయంగా పలకరించుకుంటూ, కుటుంభంతో కలిసి ట్రైన్ ఎక్కి సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఓపెన్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### – అదనపు కలెక్టర్ వేణుగోపాల్



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)– ఓపెన్ పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖ అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో పదవ తరగతి ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సజావుగా నిర్వహించాలన్నారు. ఓపెన్ పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 25 నుంచి మే 2 వరకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు అదేవిధంగా మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి 5:30 వరకు రెండు దఫాలుగా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో మూడు సెంటర్లకు గాను 846 మంది, అలాగే ఇంటర్మీడియట్ పరీక్షలకు 4 కేంద్రాల్లో 978 మంది హాజరవుతారని తెలిపారు. కేంద్రాల్లోకి మొబైల్స్,వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించకూడదని పేర్కొన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలని, కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసివేదించాలని సూచించారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులు తో పాటు ఏఎన్ఎం సిబ్బందిని నియమించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని త్రాగునీరు అందుబాటులో ఉంచాలి అన్నారు. పరీక్ష నియమాలను బట్టి విద్యార్థులు సౌకర్యార్థం బస్సులను నడిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులను అందరూ సమన్వయంతో పనిచేసే పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేల చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, పోలీస్, వైద్య, పోస్టల్, విద్యుత్, మున్సిపాలిటీ ,గ్రామపంచాయతీ శాఖల నుండి అధికారులు హాజరయ్యారు.



## ఈ నెల 14న బి.ఆర్.అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

### – ఎస్ఓటు జిఎం జీవి.కోటిరెడ్డి



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని ఈ నెల 14న ఘనంగా నిర్వహించాలని ఎస్.ఓ.టు జి.ఎం జీవి కోటిరెడ్డి, కన్వీనర్ తెలిపారు. బుధవారం కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతోత్సవం ఏర్పాట్లపై ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ బి.శివకేశవరావు, ఎస్.ఈ (ఈ అండ్ ఎం) టి.శ్రీకాంత్, డివై.ఎస్.ఈ (సివిల్) అచ్యుతరామయ్య, కే.చంద్రశేఖర్ ఎస్.ఈ (ఎస్.ఎం.ఎం.సీ) ఎం.వి.టి.సి–ఎస్.సి లైసెన్ ఆఫీసర్, భూక్య రాందాస్, ఎస్.ఈ (ఎస్.ఎం.ఎం.సీ), జీకే ఓ.సి, ఎస్.టి. లైసెన్ ఆఫీసర్, తేజావత్ వీరన్న, ఈ.ఈ (ఈ అండ్ ఎం) జీకే ఓ.సి, అంతోటి. నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ ఫర్ సింగరేణి ఎస్.సి అండ్ ఎస్.టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్, ఆర్.సురేష్, బ్రాంచ్ సెక్రటరీ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ కొత్తగూడెం ఏరియా, పొంగాటి అంకుస్, ఎస్.సి అసోసియేషన్ సెంట్రల్ కమిటీ మెంబర్, బి.వెంకటస్వామి, ఎస్.సి.అసోసియేషన్ వైస్.ప్రెసిడెంట్, వి.హీరలాల్, ఎస్.టి అసోసియేషన్ సెక్రటరీ, డి.భీమయ్య, ఎస్.టి అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ పిఓ జి.సంఘమిత్ర, సిహెచ్. సాగర్, సింగరేణి సేవ సమితి కోఆర్డినేటర్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.


## వినాయకపురం కాలనీలో బిర్రం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని మండల నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు కఠోర ఉపవాసం చేసే ముస్లిం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. మండల పరిధిలోని వినాయకపురం కాలనీలో గల మసీద్‌లో ముస్లిం మత గురువుతో ప్రత్యేక ప్రార్థనలు చేసి వారితో కలిసి ఇఫ్తార్ విందు చేశారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు సదర్ ఎస్కె సాజిద్, ఎస్కె మహ్మద్, ఖాశీం, ఎస్డి హఫీజ్, ఎస్కె వలీపాషా, ఎస్కె పాషా, ఎస్కె అన్వర్, ఎస్కె ఖాదర్, ఎస్కె షౌకత్, జిలానీ, షుకూర్, సయ్యద్ లీల్, అబ్దుల్ రెహ్మాన్, యాకుబ్ పాషా, అహ్మద్, మౌలాలి, జిలానీ గ్రామ పెద్దలు పొట్టా రాజులు, ఉప్పల ప్రసాద్, మురళి, లోకం సాంబశివరావు, బేతి రాజశేఖర్, మల్లి, రాంబాబు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



# తండ్రి ఆర్.ఎం.పి... తనయుడు ఎంబిబిఎస్





## -తండ్రి కోరిక నెరవేర్చిన యువ డాక్టర్ దినేష్

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని గౌతంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో రావి కుంట కరుణాకర్ గత 30 సంవత్సరాలుగా ప్రథమ చికిత్స నిర్వహిస్తూ ఎందరికో ఫస్ట్ ఎయిడ్ ద్వారా తన సేవలను అందిస్తున్నారు.వారి కుమారుడు దినేష్ హైదరాబాదులో డాక్టర్ పట్టా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ హుజురాబాద్ నుండి గత 40 సంవత్సరాల క్రితం ఇక్కడికి రావడం జరిగిందని డాక్టర్ కావాలన్న తన కోరిక తీరలేదని దానితో కుమారుని డాక్టర్ చేయాలని ఎంతో కష్టపడి ఎంబిబిఎస్ చదివిపించడం జరిగిందన్నారు. తన కలలను సాకారం చేస్తూ కుమారుడు దినేష్ ఎంతో పట్టుదలతో నేడు ఎంబిబిఎస్ పట్టా అనుకోవడంతో చాలా సంతోషంగా ఉందని వారన్నారు. ఈ సందర్భంగా యువ డాక్టర్ దినేష్ మాట్లాడుతూ గౌతమ్ పూర్ లో 1999 వ సంవత్సరంలో పుట్టి భారత్ పబ్లిక్ స్కూల్లో పదవ తరగతి వరకు చదువుకోవడం జరిగిందని నలంద కాలేజీలో ఇంటర్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. నేడు తన తండ్రి ఆశను నెరవేర్చాలని సంకల్పంతో పట్టుదలతో ఎంబిబిఎస్ పూర్తిచేసి పట్టా అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తల్లిదండ్రుల కలలను నిజం చేసినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా కరుణాకర్ కళావతి దంపతులను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు, తన ఉపాధ్యాయులకు, మిత్రులందరికీ డాక్టర్ దినేష్ కృతజ్ఞతలు తెలియజేసారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

-



మాజీ ఎమ్మెల్యే హరిప్రియ.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - ముస్లిం సోదర సోదరీమణులంతా ఈద్ ఉల్ ఫితర్ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర ప్రార్ధనలతో అల్లా దీవెనలు పొందాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్ధనలు క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయని తెలిపారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందని హరిప్రియ గుర్తుచేశారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని, వారి సంక్షేమానికి ప్రతి ఏటా భారీగా నిధులు కేటాయించి ఎన్నో కార్యక్రమాలు అమలుచేస్తున్నదని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## నేడు మల్కారం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) - మండలపరిధిలోని మల్కారం సబ్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం 8 గంటల నుండి 33 కెవి లైన్ మరమత్తులు నిర్వహించనున్నట్లు అశ్వరావుపేట ఏడిఈ బి.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్కారం సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు జరిగి విద్యుత్ అంతరాయానికి రైతులు సహకరించాలని కోరారు.

# సారపాకలు వైభవంగా కొనసాగుతున్న పొంగళ్ల జాతర



బూర్గంపాడు, సూర్య(మేజర్‌న్యూస్) - సారపాకలోని గాంధీనగర్‌లో కొలువైన శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో 3వరోజు బుధవారం పొంగళ్ల జాతర వైభవంగా కొనసాగింది. అమ్మవారికి అర్చకులు, వేదపండితులు ఎంతోవైభవంగా పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో, రైతులు పాడిపంటలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పొంగళ్లతో కూడిన బోనాలను అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయకమిటీ నిర్వాహకులు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేయగా పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం ఆలయం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెల్ది శివసాయికుమార్ శర్మ, కమిటీ నిర్వాహకులు సిలివేరు శ్రీనివాసరావు, వీరాంజనేయులు, అజ్మీరా రాంజీ, నాగులవంచ రమేష్, భూక్యా రమేష్, కర్రి జగన్నాధరావు, భక్తులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - పవిత్ర రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు బుధవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా నెల రోజులుగా ముస్లిం సోదర, సోదరీమణులంతా కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించడం అన్నది చాలా గొప్పదన్నారు. భక్తిప్రవృత్తులు, ఏకాగ్రత, ఆత్మను క్రమపద్ధతిలో ఉంచుకుని క్రమశిక్షణలతో ఉపవాస దీక్షలు కొనసాగించిన ముస్లిం సోదర, సోదరిమణులు రేపు జరగబోయే ప్రార్ధనలో దేశ భవిష్యత్ బాగుండాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆ అల్లాహ్ ను కోరాలన్నారు.

## కూర చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) -మండలపరిధిలో కూర చారిటబుల్ సర్వీసెస్ వ్యవస్థాపక అధ్యక్షులు కూర శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా కూర బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. నిరుపేదలకు చేయూత, స్కూల్లో మైక్ సెట్, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్, ఫ్యాన్సు, ప్లేట్స్, చలికాలంలో నిరుపేదలకి దుప్పట్లు పంచుట మొదటి కోవిడ్, రెండో కోవిడ్ సమయాలలో నిరుపేదలకు గుర్తించి వారికి నిత్యవసరం సరుకులు , శానిటైజర్స్, మాస్కులు ఇంకా అనేక రకాల సేవా కార్యక్రమం నిర్వహించామన్నారు.ఇప్పటివరకు15 లక్షల మొక్కలు నాటడం చేయడం ద్వారా కొత్తగూడెం పుర ప్రముఖులు, ఆర్యవైశ్య ప్రముఖులు అభినందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముక్క కనకేశ్వరరావు, తెల్లాకుల డైమండ్ రావు , కొదుమూరి శ్రీనివాస్, పల్లపోతు శ్రీనివాస్, వెచ్చ శ్రీరాములు, వంకాయల సాయి ప్రసాద్ ,నరేంద్రుల ఋషి కుమార్, దారా రమేష్ , దారా నగేష్, వందనపు శ్రీధర్, పల్లపోతు సాయిబాబా, కృష్ణార్జున రావు , దస్తగిరి గారు, చారు గుండ్ల నాగేశ్వరరావు, తాటికొండ సంతోష్ లగడపాటి రమేష్ ,చారు గుండ్ల నాగేశ్వరరావు , ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.